నాటకాలకు పూర్వవైభవం తీసుకొద్దాం

నాటకం కోసం విరాళం అందజేస్తున్న బీఆర్ఎస్ నేత కొండల్‌యాదవ్

వెల్దండ, ఏప్రిల్ 9 : గ్రామాల్లో పౌరాణిక నాటకాలకు పూర్వ వైభవం తీసుకురావాలని బీఆర్ఎస్ యువనేత తగుళ్ల కొండల్‌యాదవ్ అన్నారు. మంగళవారం మండలంలోని పోతెపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న రేణుకా ఎల్లమ్మ దేవత పౌరాణిక నాటకం ప్రదర్శనకు ఆయన రూ.పది వేలు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా కొండల్ యాదవ్ మాట్లాడుతూ అంతరించి పోతున్న కళలను ప్రొత్సహించాల్సి అవసరం ఉందని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో తాండ్ర సైదయ్య, వెంకటయ్య, మార్కండేయ, కృష్ణయ్య, గోపాల్, వరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కలిసిమెలిసిజీ వించాలి

కవులనుస న్మానిస్తున్న సాహిత్య బృందం

నాగర్‌కర్నూల్, ఏప్రిల్ 9: కులమతాల కతీతంగా అందరూ కలిసి మెలి సి జీవించాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు ఆనంద్‌జీ కోరారు. క్రోధి నామ సంవత్సర ఉగాది పండుగ సందర్భంగా మంగళవారం నెలపొడుపు సాహిత్య సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని సింగిల్ విండో సమావేశం హాల్‌లో కవి, గాయకుడు కల్వకోల్ మద్దిలేటి అధ్యక్షతన నిర్వహించిన కవిసమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రజలను చైతన్యవంతం చేసే కవిత్వం రావాలని, దేశం ప్రమాదంలో ఉందని రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. అవినీతి లేని ప్రభుత్వాలను ఎన్నుకోవాలని ఆ దిశగా కవులు కవిత్వాలను ఈటెల్లా విసురాలని కోరారు. విశిష్ట అతిథిగా హాజరైన సీఎన్ఆర్ విద్యాసంస్థల అధినేత చింతలపల్లి భాస్కర్‌రావు మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక రంగాల్లో ఎదిగినట్లుగానే ఆహార పంటల సాగులో దేశం ప్లాస్టిక్ భూతం ప్రజల్ని పట్టిపీడిస్తున్నదని ప్లాస్టిక్ రహిత సమాజం కోసం కవులు తమ కలాలకు పదునుపెట్టాలని కోరారు. ఈ కవి సమ్మేళనంలో 40 మందికి పైగా కవులు హాజరై కవితా గానం చేశారు. అంతకుముందు కవులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నెలపొడుపు సంస్థ అధ్యక్షుడు వనపట్ల సుబ్బయ్య, గౌరవాధ్యక్షుడు కందికొండ మోహన్, గడ్డంపల్లి భూపాల్ రెడ్డి, వెన్నెల సాహిత్య అకాడమీ అధ్యక్షుడు ముచ్చర్ల దినకర్, గన్నోజు గోపాలచారి, గుడిపల్లి నిరంజన్ , ఇద్రిస్, గబ్బిశేఖర్, దేవరపాక కృష్ణయ్య, ఆర్కల రాజేశ్, గుడిపల్లి రవి, వాకిటి అశోక్, బోనాసి తిరుపతయ్య హరిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

చిరుత దాడితో లేగ దూడ మృతి

మృత్యువాతప డ్డ లేగ దూడ

బిజినేపల్లి, ఏప్రిల్ 9: చిరుత దాడిలో లేగదూడ మృతి చెందిన ఘటన మండలంలోని వసురాంతండా సమీపంలో సోమవారం చోటు చేసుకున్నది. స్థానికుల వివరాల ప్రకారం తండాకు చెందిన రైతు రాముడునాయక్‌తండా సమీపంలో ఉన్న వ్యవసాయ పొలంలో రోజులాగే లేగ దూడను కట్టెశాడు. సోమవారం దూడపై చిరుత దాడి చేసి చంపేసిందని తెలిపారు. ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇవ్వడంతో రేంజర్ పర్వేజ్ అహ్మద్, సెక్షన్ అధికారి చంటి, గంగారం బీట్ అధికారి మోహన్ మంగళవారం ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. కాగా గత కొన్ని రోజులుగా గంగారం, లట్టుపల్లి, మమ్మాయిపల్లి, అల్లీపూర్ పరిసరాల్లో చిరుత సంచరిస్తోందని ఆయా గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. త్వరలోనే చిరుతను పట్టుకుంటామని అటవీ శాఖ అధికారులు తెలిపారు.

బహుమతుల ప్రదానం

పోలిశెట్టిపల్లిలో పోటీలు పాల్గొన్న వృషభాలు

బల్మూరు, ఏప్రిల్ 9: మండలంలోని పోలిశెట్టిపల్లిలో ఉగాది సందర్భంగా నిర్వహించిన మండలస్థాయి ఎద్దుల బండలాగుడు పోటీల్లో నిర్వహించారు. విజేతలకు మంగళవారం బహుమతులు అందజేశారు. అనంతరం గ్రామస్తులు అంజీ, నర్సింహ అన్నదానం చేశారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల రైతులు, తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

వెన్నచర్లలో జిల్లా స్థాయి కబడ్డీపోటీ లనుప్రారంభిస్తున్న ఎంపీపీ ప్రతాప్‌గౌడ్

పెద్దకొత్తపల్లి, ఏప్రిల్ 9: క్రీడలు మానసిక ఉల్లాసానిస్తాయని ఎంపీపీ ప్రతాప్‌గౌడ్ అన్నారు. మండలంలోని వెన్నచర్ల గ్రామంలో ఉగాది పండుగను పురస్కరించుకొని మంగళవారం జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించారు. పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో క్రీడాకారుల్లో ఉత్సాహం నింపేందుకు జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రవికుమార్, నాయకులు పర్వతాలు, భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED
★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-311821-All

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివాంచు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794



నాగులపల్లి వాగులో జేసీబీ సాయంతో ట్రాక్టర్‌లోకి ఇసుకను తోడుతున్న అక్రమార్కులు

ఇసుకాసురులు

- ఇష్టానుసారంగా ఇసుకను తోడేస్తున్న అక్రమార్కులు
- వాగులను చెరబడుతూ అక్రమంగా రవాణా
- నిత్యం వందకుపైగా ట్రాక్టర్లతో ట్రిప్పులు
- ఏటా రూ.1.50 కోట్ల వ్యాపారం
- ప్రభుత్వ ఆదాయానికి గండిపెడుతున్న ప్రబుద్ధులు
- అధికారుల కనుసన్నల్లో కొనసాగుతున్న దందా!

కోడేరు, ఏప్రిల్ 9 : మండలంలోని వాగుల నుంచి అక్రమార్కులు రాత్రి పగలు తేడా లేకుండా ఇసుకను తోడేస్తున్నా పట్టించుకునే నాథుడే లేడని రైతులు వాపోతున్నారు. జేసీబీల సహాయంతో ఇసుక తోడేయడంతో భూగర్భ జలాలు అడుగంటి బోర్లు వట్టి పోతున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని నాగులపల్లి ముత్తిరెడ్డిపల్లి వాగు, నాగులపల్లితండా వాగు, ఖానాపూర్ వాగు, మైలారం వాగుల్లోంచి ఇసుక వ్యాపారులు ఉదయం రాత్రి తేడా లేకుండా జేసీబీలతో ఇసుకను ట్రాక్టర్లలో ఎత్తిపోసి వాగుల పరిసర ప్రాంతాల్లో డంపు చేసి అక్కడి నుంచి వనపర్తి, కొల్లాపూర్, నాగర్‌కర్నూల్ తదితర ప్రాంతాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారన్నారు. మహాత్మాగాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం (ఎంజీకేఎల్ఐ) రెండో లిఫ్టు ద్వారా పాన్‌గల్ బ్రాంచి కాలువతో పాటు చెరువులు, కుంటల్లోకి కేసీఆర్ ప్రభుత్వం ఆరేళ్లుగా నీటిని వదలడంతో మండంలోని అన్ని గ్రామాల్లో ఉన్న వాగులు వంకలు ఉధృతంగా ప్రవహించి ఇసుక మేటలు వేశాయి. ఆయా వాగుల నుంచి అక్రమార్కులు జేసీబీలతో తోడి ట్రాక్టర్ల ద్వారా వందల కొద్ది ట్రిప్పుల ఇసుక తరలిస్తుండడంతో వాగుల్లో పెద్ద పెద్ద గోతులు ఏర్పడుతున్నాయన్నారు. దీంతో భూగర్భ జలాల మట్టం తగ్గి వాగుల సమీపంలోని వ్యవసాయ బోరు బావులు వట్టిపోయి పంటలు ఎండుతున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

తనిఖీలు చేసి చర్యలు తీసుకుంటాం..

మండలంలోని వాగుల్లో అక్రమంగా ఇసుక తరలిస్తున్నట్లు తమ దృష్టికి రాలేదు. వాగుల్లో అనుమతి లేకుండా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. ప్రభుత్వ పనులకు కూడా అనుమతి ఉంటేనే ఇసుక తరలించాలి. ఇసుక తరలింపుపై గ్రామాల్లో తనిఖీలు చేపట్టి అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం.

- విజయకుమార్, తాసీల్దార్, కోడేరు

నాగులపల్లి నుంచి ట్రాక్టర్‌లో అక్రమంగా తరలిస్తున్న ఇసుక

వాగుల పక్కనే డంపులు

నాగులపల్లితండావాగు, మైలారం వాగుల్లోంచి ట్రాక్టర్ల ద్వారా తరలించిన ఇసుకను వాగుల పరిసరాల్లో డంప్ చేసి అనంతరం అక్కడి నుంచి ట్రాక్టర్ల ద్వారా ఇతర ప్రాంతాలకు తరలిస్తూ ట్రిప్పుకు రూ.3వేల నుంచి రూ.4వేల వరకు విక్రయిస్తున్నారు. మరి కొందరు వాగు నుంచి ఇసుకను ట్రాక్టర్ల ద్వారా వాగు పక్కనే డంపు చేసి ట్రాక్టర్‌కు రూ. 1,200 విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఇలా రెండు విధాలా ఇసుకను తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారన్నారు

ఇలా తరులుతోంది..

నాగులపల్లితండా వాగు, మైలారం వాగుల నుంచి తోడిన ఇసుకను ట్రాక్టర్ల ద్వారా నాగులపల్లి, ముత్తిరెడ్డిపల్లి గ్రామాల మీదుగా అలాగే కదిరేపాడు, రాజాపూర్, సింగాయిపల్లి, వనపర్తికి, మైలారం సింగోటం గ్రామాల మీదుగా కొల్లాపూర్‌కు, జనుంపల్లి కోడేరు మీదుగా నాగర్‌కర్నూల్‌కు తరలిస్తున్నారు. రోజుకు దాదాపు 100కు పైగా ట్రిప్పుల ఇసుకను తరలిస్తూ అక్రమార్కులు సొమ్ము చేసుకుంటున్నారు. ఇదంతా రెవెన్యూ, పోలీసు అధికారుల కనుసన్నల్లోనే నడుస్తోందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

వాగుల్లో గోతులు ఏర్పడి బోర్లల్లో నీళ్లు ఇంకిపోతున్నాయని రెవెన్యూ, పోలీసు అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి ఇసుక అక్రమ రవాణాను అరికట్టి భూగర్భజలాలను కాపాడాలని మండల రైతులు కోరుతున్నారు.

కొల్లాపూర్ రామమందిరంలో పంచాంగశ్రావణంలో పాల్గొన్న మంత్రి జూపల్లికృష్ణారావు

భక్తిశ్రద్ధలతో ఉగాది

- ఆలయాల్లో పంచాగ శ్రవణం
- ప్రజలు అన్నిరంగాల్లో అభివృద్ధి సాధించాలి
- మంత్రి జూపల్లి కృష్ణారావు

కొల్లాపూర్, ఏప్రిల్ 9 : క్రోధి నామ సంవత్సరంలో అంతా శుభం జరగాలని, ప్రజలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని ఎక్సైజ్, పర్యాటకశాఖ మంత్రి జూపల్లికృష్ణారావు ఆశాభావం వ్యక్తం చేశారు. ఉగాది సందర్భంగా మంగళవారం సాయంత్రం రామాలయంలో అర్చకులు శివానందశర్మ, రాఘవేంద్రశర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన పంచాంగ శ్రవణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ సమృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంటలతో వెల్లివిరియాలని ప్రార్థిస్తున్నానని తెలిపారు. అనంతరం రత్నగిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని చలివేంద్రాన్ని, కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రామచంద్రారెడ్డి, కౌన్సిలర్లు నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

అమ్రాబాద్‌లో..

అమ్రాబాద్, ఏప్రిల్ 9: అమ్రాబాద్, పదర మండలాల్లో ఉగాది పండుగను మంగళవారం భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. మండల కేంద్రంలోని కోదండ రామాలయంలో ఆలయ ధర్మకర్త శ్రీనివాసాచార్యులు పూజలు చేశారు.

కల్వకుర్తిలో..

కల్వకుర్తి, ఏప్రిల్ 9 : ఉగాది పండుగను ప్రజలు ఘనంగా జరుపుకొన్నారు. సాయంత్రం పలు ఆలయాల్లో వేద పండితులు ప్రజలకు పంచాంగం చదివి వినిపించారు. పట్టణంలోని వివేకానంద సేవా బృందం ఆధ్వర్యంలో మైసమ్మ ఆలయం వద్ద ఉగాది పచ్చడిని పంపిణీ చేశారు.

వెల్దండలో..

వెల్దండ, ఏప్రిల్ 9 : మండలంలో ఉగాది వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకొన్నారు. స్థానిక ఆలయాల వద్ద గ్రామ పురోహితుడు పంచాంగం చదివి వినిపించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

తిమ్మాజిపేటలో మండలంలో

తిమ్మాజిపేట, ఏప్రిల్ 9 : మండలంలోని ఉగాదిని భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి ఉగాది పచ్చడిని పంపిణీ చేశారు. సాయంత్రం ఆలయాల్లో వేద పండితులు పంచాంగం చదివి వినిపించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

కల్వకుర్తి మండలంలో..

కల్వకుర్తి రూరల్, ఏప్రిల్ 9 : మండలంలో ఉగాది పర్వదినాన్ని ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఉదయం నుంచి ఆయా గ్రామ ఆలయాల్లో ప్రజలు ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం పంచాంగం చదివి వినిపించారు.

వంగూరులో..

వంగూరు, ఏప్రిల్ 9 : ఉగాది వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. వివిధ ఆలయాల్లో పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. సాయంత్రం వేదపండితులు పంచాంగం చదివి వినిపించారు. కార్యక్రమాల్లో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి మండలంలో..

పెద్దకొత్తపల్లి, ఏప్రిల్ 9: మండల కేంద్రంతో పాటు పెద్ద కార్పాముల, పెద్దకొత్తపల్లి, సాతాపూర్, కల్వకోల్, చంద్రకల్, వెన్నచర్ల, ముష్టిపల్లి తదితర గ్రామాల్లో ఉగాది పండుగను మంగళవారం ఘనంగా జరుపుకొన్నారు. ఆలయాల్లో వేద పండితులు పంచాంగం చదివి వినిపించారు.

నాగర్‌కర్నూల్‌లో..

నాగర్‌కర్నూల్, ఏప్రిల్ 9: జిల్లా కేంద్రంతో పాటు మున్సిపల్ పరిధిలోని గ్రామాలు, మండలంలోని ఆయా గ్రామాల్లో క్రోధి తెలుగునామ సంవత్సరం ఉగాది వేడుకలను సోమవారం ప్రజలు ఘనంగా జరుపుకొన్నారు. సీతారామచంద్రస్వామి ఆలయంలో, హౌజింగ్ బోర్డులోని వెంకటేశ్వరస్వామి, ఆంజనేయస్వామి ఆలయాలు, మండలంలోని పెద్దముద్దునూర్, నల్లవెల్లి, శ్రీపురం, తూడుకుర్తి గ్రామాల్లోని ఆలయాల్లో పూజలు చేశారు. సాయంత్రం ఆలయాల్లో పండితులు పంచాంగం చదివి వినిపించారు.

పంజుగులలో పంచాంగ పఠనం

కల్వకుర్తి, ఏప్రిల్ 9 : కల్వకుర్తి మండలం పంజుగుల గ్రామంలో ఉగాది పండుగను పురస్కరించుకొని మంగళవారం హనుమాన్ ఆలయంలో పంచాంగం చదివి వినిపించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

చారకొండలో..

చారకొండ, ఏప్రిల్ 9 : మండలంలోని వివిధ గ్రామాల్లో మంగళవారం తెలుగు సంవత్సరాది వేడుకలను ప్రజలు భక్తి శ్రద్ధలతో జరుపుకొన్నారు. శిరసనగండ్ల సీతారామచంద్రస్వామి తదితర ఆలయాల్లో అర్చకులు పంచాగం చదివి వినిపించారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ గురువయ్యగౌడ్, ఎంపీటీసీ లక్ష్మణ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బాల్‌రాం తదితరులు పాల్గొన్నారు.

బిజినేపల్లి మండలంలో..

బిజినపల్లి, ఏప్రిల్ 9: మండలంలో ఉగాది పండుగను ఘనంగా జరుపుకొన్నారు. వట్టెం, బిజినపల్లి, పాలెం, వడ్డేమాన్, గంగారం, మంగనూరు తదితర గ్రామాల్లోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం ఆలయాల్లో పంచాంగం చదివి వినిపించారు.

లింగాల మండలంలో..

లింగాల, ఏప్రిల్ 9: మండల ప్రజలు మంగళవారం క్రోధినామ సంవత్సర ఉగాది పర్వదిన వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని కోదండరామాలయం, ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం పంచాంగం చదివి వినిపించారు. కార్యక్రమంలో ఎంపీపీ లింగమ్మ, జెడ్పీటీసీ నేజమ్మ, సింగిల్ విండో చైర్మన్ హన్మంత్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీలు తిర్పతయ్య, పార్వతమ్మ పాల్గొన్నారు.

అచ్చంపేటలో..

అచ్చంపేటటౌన్, ఏప్రిల్ 9: ఉగాది పండుగను అచ్చంపేట ప్రజలు ఘనంగా జరుపుకొన్నారు. సాయంత్రం పలు ఆలయాల్లో పంచాంగం కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని భ్రమరాంబ ఆలయంలో అర్చకుడు మూలమల్ల వెంకటశాస్త్రి పంచాంగం చదివి వినిపించారు. కార్యక్రమంలో పోకల మనోహర్, పోకల శ్రీధర్, వెంకటేశ్, గోపిశెట్టి నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

ఉప్పునుంతల మండలంలో..

ఉప్పునుంతల, ఏప్రిల్ 9: మండలంలో ఉగాదిని ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా పలుఆలయాల్లో పూజలు నిర్వహించారు. శివాలయంలో పురోహితుడు శ్రీనివాసశర్మ పంచాంగం చదివి వినిపించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు అనంతారెడ్డి, జంగిరెడ్డి, చిన్నజంగిరెడ్డి, నారంరెడ్డి, వెంకట్‌రెడ్డి, కుమారస్వామి, ప్రభాకర్ రెడ్డి, అచ్చుతారెడ్డి, యాదయ్య పాల్గొన్నారు.

కల్వకుర్తిలో పచ్చడిని పంపిణీ చేస్తున్న నిర్వాహకులు

నాగర్‌కర్నూల్‌లో రామాలయంలో..

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

తిమ్మాజిపేట, ఏప్రిల్ 9 : రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న వ్యక్తి మంగళవారం మృతి చెందాడు. గ్రామస్తుల కథనం మేరకు మండలంలోని అమ్మపల్లికి చెందిన కుమ్మరి శానయ్య (48) ఈ నెల 7న గ్రామం నుంచి మారేపల్లికాలనీ వైపు తన స్కూటీపై వెళ్తుండగా రోడ్డుపై పరచిన కంకరపై అదుపు తప్పి పక్కనే ఉన్న గంతలో పడిపోవడంతో తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స కోసం మహబూబ్‌నగర్ లోని ఓ ప్రైవేటు దవాఖానకు తరలించాగా అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌లోని నీమ్స్‌కు తరలించారు. అక్కడి చికిత్స పోందుతూ మంగళవారం ఉదయం మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. కాగా రోడ్డు నిర్మాణం కోసం కంకర పరిచి వదిలేయడంతో ప్రతి రోజూ ప్రమాదాలు జరుగుతున్నాయని గ్రామస్తులు తెలిపారు. అధికారులు వెంటనే స్పందించి పనులను పూర్తిచేయించాలన్నారు.

మున్సిపల్ ఇంజినీర్ మృతిపై సంతాపం

కొల్లాపూర్, ఏప్రిల్ 9: కొల్లాపూర్ మున్సిపాలిటీ అసిస్టెంట్ ఇంజినీర్ వి.నర్సింహ అనారోగ్యంతో సోమవారం మృతి చెందాడు. ఆయన మృతిపై మున్సిపల్ అధికారులు, సిబ్బంది మంగళవారం సంతాపం ప్రకటించి బాధిత కుటుంబానికి సానుభూతి తెలిపారు.

ఉద్యానవన పంటలను సంరక్షించుకోవాలి

- జిల్లా ఉద్యానవన, పట్టుపరిశ్రమశాఖాధికారి చక్రపాణి

నాగర్‌కర్నూల్, ఏప్రిల్ 9: ఉద్యానవన పంటలను వేసవిలో అగ్ని ప్రమాదాల బారిన పడకుండా సంరక్షించుకోవాలని జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖాధికారి చక్రపాణి రైతులకు సూచించారు. వేసవిలో ఉద్యానపంటల సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి మంగళవారం ప్రకటనలో రైతులకు సూచించారు. జిల్లాలో 55,949 ఎకరాల్లో ఉద్యాన, పట్టు పరిశ్రమ పంటలు సాగులో ఉన్నాయని, వీటిలో ప్రధానంగా ఆ యిల్‌పాం 5,809 ఎకరాలు, మామిడి 33,878 ఎకరాల్లో, మిరప 14,795 ఎకరాల్లో సాగులో ఉన్నట్లు పే ర్కొన్నారు. వేసవిలో ప్రతి ఏటా ముదురు మామిడి, సపోటా, నిమ్మ, బొప్పాయి, అరటి, ఆయిల్‌పాం తదితర తోటలు అలాగే బిందు సేద్య పరికరాలు అగ్ని ప్రమాదంలో కాలిపోతున్నాయి కావున రైతులు జాగ్రత్తలు పాటించాలన్నారు.

అగ్ని ప్రమాదాలకు కారణాలు

తోటల సాగులో యాజమాన్య పద్ధతులు పాటించకపోవడంవల్ల ప్రమాదాలు చోటు చేసుకుంటాయన్నారు. తోటల్లో కలుపు, పిచ్చిమొక్కలు పెరగడంతో వేసవిలో ఎండి అగ్నిప్రమాదాలకు కారణమవుతాయన్నారు. తోటల చుట్టూ పంట వ్యర్థాలను కాల్చివేసేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

నివారణ చర్యలు

తోటల చుట్టూ ఫైర్‌లైన్ ఏర్పాటు చేసుకోవాలి. ఆరు అడుగుల దూరంలో చుట్టూ ఎండిన ఆకులు, గడ్డి లేకుండా తొలగించాలి. పాదుల్లో తేమ ఉండేలా చూసుకోవాలి. మల్చింగ్ చేసి, బిందు సేద్యం ద్వారా నీరు పారపెట్టాలి. ఎప్పటికప్పుడు కలుపును నివారించాలన్నారు. చెట్లకు అల్లుకున్న పిచ్చి తీగలు, ఎండు మండలు, కొమ్మలు, ఎండు పుల్లలు ఒకటి రెండు వారాల తర్వాత తొలగించాలి. తోటల్లో అంతర పంటలను సాగుచేసుకోవాలని, ఎండు ఆకులు, ఇతర వ్యర్థాలను డీ కంపోజ్‌తో కుల్లిపోయే విధంగా చేయాలన్నారు. వ్యవసాయ శాస్త్రవేత్తల సలహాలు, సూచనలు పాటించి వేసవిలో తోటలను సంరక్షించుకోవాలన్నారు.

చలివేంద్రం ప్రారంభం

కొల్లాపూర్, ఏప్రిల్ 9: మండలంలోని రామాపురం రాజారెడ్డికాలనీలో చత్రపతి శివాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో మంగళవారం చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా సంఘం సభ్యులు మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో యువజన సంఘం నాయకులు బిజ్జల శేఖర్‌రెడ్డి, ఆకునమోని నరేశ్, రవికుమార్‌గౌడ్, మల్లేశ్, దాసరి ఆంజనేయులు, మహేశ్, వెంకటేశ్, గడ్డం నరేశ్, రమణాజీరావు పాల్గొన్నారు.

వైభవంగా మల్లన్న రథోత్సవం

రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

శ్రీశైలం, ఏప్రిల్ 9 : శ్రీశైల క్షేత్రంలో ఉగాది పర్వదినం సందర్భంగా మంగళవారం మల్లన్న రథోత్సవం కనుల పండువగా నిర్వహించారు. ఈవో పెద్దిరాజు ఆధ్వర్యంలో వేదపండితులు భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఉత్సవ మూర్తులను రథంపై అధిష్టించి ప్రత్యేక పూజలు చేసి రథోత్సవం నిర్వహించారు. ఉగాది మహోత్సవాల్లో భ్రమరాంబ అమ్మవారు శ్రీరమావాణి సేవిత రాజరాజేశ్వరీ అలంకారంలో భక్తులకు దర్శమిచ్చారు.

మల్లన్నను దర్శించుకున్న జగద్గురు పీఠాధిపతి

శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లను శ్రీశైల జగద్గురు పీఠాధిపతి చెన్న సిద్ధరామ శివాచార్య మహాస్వామి దర్శించుకున్నారు.

ఘనంగా లక్ష్మీచెన్నకేశవస్వామి కల్యాణోత్సవం

ఊర్కొండ, ఏప్రిల్ 9 : మండలంలోని బొమ్మరాజుపల్లిలో లక్ష్మీచెన్న కేశవస్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించారు. గంగాపురంలోని చెన్నకేశస్వామిని ఢిల్లీ రాజులు వెంబడించగా బొమ్మరాజుపల్లి చెన్నయ్యగుట్టపై దాగినాడని అందుకే ప్రతి ఉగాది రోజున చెన్నయ్యగుట్టపై కల్యాణం జరిపించి గుట్టపై దీపం వెలిగిస్తారు.